నమస్తే తెలంగాణ
నిపుణ II Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీ పరీక్షల ప్రత్యేకం
సోమవారం 4-3-2024

కేవలం భారతీయులకు మాత్రమే లభించే ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఏ ఆర్టికల్స్‌లో పేర్కొన్నారు?

**ఆర్టికల్స్ 15, 16, 19, 29**

'రాజ్యం'(state) నిర్వచనం గురించి రాజ్యాంగంలో ఎక్కడ వివరణ ఉంది?

**ఆర్టికల్ 12**

సుప్రీం కోర్టు ఏ కేసు సందర్భంగా 'రాజ్యం' వివరణను స్పష్టంగా పేర్కొన్నది?

**అజయ్‌హాసియా Vs ఖలీద్ ముజీబ్ కేసు**

# నిర్దేశిక నియమాలను రాజ్యాంగం ఎవరికి సమర్పించింది?




**1. కిందివాటిలో ఆదేశిక సూత్రాలకు సంబంధించి సరికానిది ఏది?**
1) ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ నుంచి గ్రహించారు
2) ఇవి రాజ్యాంగ లక్ష్యాలను తెలియజేస్తాయి
3) ఆర్థిక, సామాజిక ప్రజాస్వామ్యాన్ని సాధించడంలో తోడ్పడతాయి
4) వీటికి న్యాయ సంరక్షణ కలదు

**2. ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాల మధ్య వ్యత్యాసాలు ఏవి?**
ఎ) ప్రాథమిక హక్కు ప్రభుత్వానికి వ్యతిరేక అంశాలు, అయితే ఆదేశిక సూత్రాల అనుకూల అంశాలు
బి) ప్రాథమిక హక్కులు న్యాయ సమ్మతమైనవి కాని ఆదేశిక సూత్రాలు న్యాయ సమ్మతమైనవి కాదు
సి) ప్రాథమిక హక్కులు రాజ్యాంగ ఆధారాన్ని కలిగి ఉంటే ఆదేశిక సూత్రాలు కేవలం ఒడంబడికల ఆధారమైనవి
డి) ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలకు వివాదం వస్తే ప్రాథమిక హక్కులే చెల్లుబాటు అవుతాయి
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

**3. నిర్దేశిక నియమాలను రాజ్యాంగం ఎవరికి సమర్పించింది?**
1) పౌరులకు 2) సమాజానికి
3) రాజ్యానికి 4) విదేశీయులకు

**4. భారత రాజ్యాంగం ప్రకారం సంపద కేంద్రీకరణ దేన్ని ఉల్లంఘించినట్లు?**
1) సమానత్వపు హక్కు
2) ఆదేశిక సూత్రాలు
3) స్వాంతంత్ర్యపు హక్కు
4) సంక్షేమ రాజ్య భావన

**5. రాజ్యాంగం భారత పౌరులకు ఆర్థిక న్యాయాన్ని దేని ద్వారా హామీ ఇస్తుంది?**
1) ఆదేశిక సూత్రాలతో
2) ప్రాథమిక హక్కులతో
3) ప్రాథమిక విధులతో
4) పై అన్నింటితో

**6. పేదలకు ఉచిత న్యాయం అందించాలని ఎక్కడ పొందుపరిచారు?**
1) ప్రాథమిక విధులు
2) ఆదేశిక సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) ప్రవేశిక

**7. న్యాయవ్యవస్థ (Judiciary System) కూడా రాజ్యంగా పరిగణించబడుతుందని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా తీర్పునిచ్చింది?**
1) జస్టిస్ రంగనాథ్ మిశ్రా Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
2) ఎ.ఆర్. అంతూలే Vs ఆర్.ఎస్. నాయక్
3) దేవీలాల్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా
4) శంకరీ ప్రసాద్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా

**8. కింది ఆదేశిక సూత్రాల్లో దేన్ని ఉదారవాద నియమాల (లిబరల్ ప్రిన్సిపల్స్)కు సంబంధించి సరిగ్గా పేర్కొన లేదు?**
1) కార్యనిర్వహణ, న్యాయశాఖను వేరు చేయడం
2) ఉమ్మడి పౌర స్మృతి
3) చారిత్రక ప్రదేశాల అంశాల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి
4) చిన్న పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలి

**9. 'ఆదేశిక సూత్రాలను ప్రజలకు బాధ్యత వహించే ఏ మంత్రివర్గం విస్మరించలేదు' అని వ్యాఖ్యానించిన వారెవరు?**
1) అల్లాడి కృష్ణస్వామి అయ్యర్
2) కె. సంతానం 3) ఐవర్ జెన్నింగ్స్
4) టి.టి. కృష్ణమాచారి

**10. ఆదేశిక సూత్రాల్లో పేర్కొన్న ఉమ్మడి పౌర స్మృతి దేనికి హామీ ఇస్తుంది?**
1) ఆర్థిక సమానత్వం
2) జాతీయ రక్షణ
3) జాతీయ సమగ్రత
4) సమాజంలోని బలహీన వర్గాలకు

**11. ప్రాథమిక హక్కులు అనేవి ప్రభుత్వానికి, ప్రభుత్వరంగ సంస్థలకు వ్యతిరేకంగా లభిస్తాయే తప్ప, ప్రైవేట్ సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులకు వ్యతిరేకంగా లభించవని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా తీర్పునిచ్చింది?**
1) రాజ్ నారాయణ్ సింగ్ Vs ఇందిరాగాంధీ కేసు
2) శ్యాం దాసాని Vs సెంట్రల్ బ్యాంక్ కేసు
3) మేనకాగాంధీ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
4) మినర్వామిల్స్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

**12. ఆదేశిక సూత్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని అంశం ఏది?**
1) సమసమాజ స్థాపనే వీటి లక్ష్యం
2) ఆర్థిక వనరుల లభ్యత మేరకు అమలు చేస్తారు
3) న్యాయ రక్షణ లేనివి
4) ఇవి రాజ్య కార్యకలాపాల పరిధిని పరిమితం చేస్తాయి

**13. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన గాంధేయ సూత్రాలు ఏవి?**
ఎ. సమాజంలోని బలహీన లేదా వెనుకబడిన తరగతుల అభివృద్ధికి ప్రయత్నాలు చేయాలి
బి) వైద్య అవసరాలకు మినహా మద్యపానాన్ని నిషేధించాలి
సి) గ్రామీణ పంచాయతీలు
డి) గ్రామీణ ప్రాంతాల్లో నేత, చిన్న తరహా పరిశ్రమలు స్థాపించాలి
1) ఎ, బి, డి 2) ఎ, బి, సి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

**14. సుఖ్‌దేవ్ సింగ్ Vs భగత్ రాం(1975) కేసులో సుప్రీంకోర్టు దేన్ని రాజ్యం రాజ్య సంస్థగా పేర్కొన్నది?**
ఎ) ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్
బి) ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్
సి) లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్
డి) వాలంటరీ ఆర్గనైజేషన్స్
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) బి, సి, డి

**15. ఆదేశిక సూత్రాలు స్వాభావికంగా?**
1) ప్రభుత్వం నిర్దిష్ట చట్టాలు చేయమని న్యాయస్థానాలు ఇచ్చిన ఆదేశాలు
2) ప్రభుత్వం నిర్దిష్ట అంశాలపై శ్రద్ధ చూపాలనే ప్రార్థన
3) ప్రభుత్వం నిర్దిష్టమైన పనులు చేయరాదనే ఉత్తర్వులు
4) ప్రభుత్వం నిర్దిష్టమైన పనులు చేయాలనే సూచనలు

**16. ఆదేశిక సూత్రాల అంతిమ లక్ష్యం అజ్ఞానం, దౌర్జన్యాల నుంచి భారత ప్రజల్ని విముక్తి చేయడం అని వ్యాఖ్యానించించి ఎవరు?**
1) గజేంద్ర గడ్కర్
2) బి.ఆర్. అంబేద్కర్
3) బి.ఎన్.రావు 4) కె.సి. వేర్

**17. కిందివాటిలో పంచశీల సూత్రాలకు సంబంధించి తప్పుగా పేర్కొన్నది?**
1) శాంతియుత సహజీవనం
2) భౌగోళిక సమగ్రత– సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం
3) ఒకరి అంతర్గత విషయాల్లో మరొకరు జోక్యం చేసుకోకూడదు
4) అలీన విధానం

**18. కింది ఏ కేసులో సుప్రీంకోర్టు 'ఆదేశిక సూత్రాలు ఒకదానికి ఒకటి ప్రశంసా పూర్వకమైనవి కావు, ఒకదానికి ఒకటి త్యాగం చేయాల్సినవి కావు' అనే భావాన్ని వ్యక్తపరిచింది?**
1) గోలక్‌నాథ్ కేసు
2) కేశవానంద భారతీ కేసు
3) మినర్వామిల్స్ కేసు 4) పైవన్నీ

**19. ఆదేశిక సూత్రాలు లేదా నిర్దేశిక నియమాల ముఖ్య లక్ష్యం?**
1) వ్యక్తిగత స్వేచ్ఛను పెంపొందించడం
2) దేశ స్వతంత్రతను బలోపేతం చేయడం
3) ప్రజాస్వామ్య దేశానికి పునాదులైన సామాజిక, ఆర్థిక అంశాన్ని పెంపొందించాలి
4) పై లక్ష్యాలన్నీ సాధించడం

**20. కింది ఏ కేసులో సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కులపై ఆదేశిక సూత్రాల ఆధిపత్యాన్ని కొట్టి వేసింది?**
1) సజ్జన్ సింగ్ కేసు
2) గోలక్‌నాథ్ కేసు
3) కేశవానంద భారతి కేసు
4) మినర్వామిల్స్ కేసు

**21. స్వరాజ్ అనేది బ్రిటిష్‌వారు భారతీయులకు ప్రసాదించే ఉచిత కానుక కాదని అది భారతీయుల స్వయం వ్యక్తీకరణ అని ఎవరు వ్యాఖ్యానించారు?**
1) మహాత్మాగాంధీ
2) దాదాభాయ్ నౌరోజీ
3) గోపాల కృష్ణ గోఖలే
4) లాలా లజపతిరాయ్

**22. భారత ప్రజాస్వామ్యానికి ప్రాథమిక హక్కులు పునాదిరాళ్లు అని ఎవరు వ్యాఖ్యానించారు?**
1) జవహర్‌లాల్ నెహ్రూ
2) లాలా లజపతిరాయ్
3) నానీ పాల్కీవాలా
4) బిపిన్ చంద్రపాల్

**23. కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి?**
ఎ) 1925లో అనీ బీసెంట్ కామన్‌వెల్త్ ఆఫ్ ఇండియా అనే బిల్లును ప్రతిపాదించారు
బి) మోతీలాల్ నెహ్రూ నివేదిక ప్రాథమిక హక్కుల ఆవశ్యకతను గుర్తించింది
సి) కామన్‌వెల్త్ ఆఫ్ ఇండియా అనే బిల్లు ద్వారా ఐర్లాండ్ ప్రజలకు కల్పించిన ప్రాథమిక హక్కుల వంటివే భారత ప్రజలకు కూడా కల్పించాలని డిమాండ్ చేయడమైనది
డి) భారత జాతీయ కాంగ్రెస్ లాహోర్ సమావేశం (1929)లో ప్రాథమిక హక్కులపై తీర్మానాన్ని ఆమోదించారు
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, సి, డి 4) ఎ, బి, డి

**24. నెహ్రూ రిపోర్ట్‌కు సంబంధించి కిందివాటిలో సరైన జవాబును గుర్తించండి?**
ఎ) 1928 మే నెలలో మోతీలాల్ నెహ్రూ అధ్యక్షతన INC ఒక కమిటీ ఏర్పాటు చేసింది
బి) మోతీలాల్ నెహ్రూ కమిటీ తన రిపోర్ట్‌ను 1928, ఆగస్టు 10న సమర్పించింది
సి) మోతీలాల్ నెహ్రూ సమర్పించిన రిపోర్ట్‌పై ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరింది
డి) మోతీలాల్ నెహ్రూ సమర్పించిన రిపోర్ట్ అమల్లోకి రాకపోయినప్పటికీ చరిత్రలో 'నెహ్రూ రిపోర్ట్–1928'గా నిలిచిపోయింది
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, డి

**25. భారత జాతీయ కాంగ్రెస్ 'కరాచీ'లో నిర్వహించిన సమావేశానికి సంబంధించి సరైన జవాబును గుర్తించండి?**
ఎ) 1931లో కరాచీలో భారత జాతీయ కాంగ్రెస్ సమావేశం జరిగింది
బి) ఈ సమావేశంలో ప్రాథమిక హక్కుల తీర్మానాన్ని ఆమోదించారు
సి) ఈ సమావేశంలో ప్రాథమిక హక్కుల తీర్మానాన్ని సుభాష్ చంద్రబోస్ ప్రవేశపెట్టారు
డి) ఈ సమావేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షత వహించారు
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, డి

**26. 1931లో కరాచీలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో ప్రాథమిక హక్కులు, ఆర్థిక విధానంపై తీర్మానాన్ని ఎవరు రూపొందించారు?**
1) సర్దార్ వల్లభాయ్ పటేల్
2) జవహర్‌లాల్ నెహ్రూ
3) బిపిన్ చంద్రపాల్ 4) అనీబీ సెంట్

**27. కింది అంశాల్లో సరికాని దాన్ని గుర్తించండి?**
1) ప్రాథమిక హక్కులు రాజ్యాంగంలోని 3వ భాగంలో పేర్కొన్నారు
2) ప్రాథమిక హక్కుల వివరణ ఆర్టికల్ 14 నుంచి 35 మధ్య కలదు
3) ప్రాథమిక హక్కుల రక్షణకు ఆర్టికల్ 32 ప్రకారం సుప్రీంకోర్టు రిట్స్‌ను జారీ చేస్తుంది
4) ప్రాథమిక హక్కుల రక్షణకు ఆర్టికల్ 226 ప్రకారం హైకోర్టులు 5 రకాల రిట్స్‌ను జారీ చేస్తాయి

**28. వాటిలో సరైన జవాబును గుర్తించండి?**
ఎ) ప్రాథమిక హక్కుల ఉపసంఘం 1) సర్ తేజ్ బహదూర్ సప్రూ
బి) ప్రాథమిక హక్కుల సమన్వయ సంఘం 2) సర్దార్ వల్లభాయ్ పటేల్
సి) ప్రాథమిక హక్కుల సలహా సంఘం 3) జె.బి. కృపలాని
1) ఎ–2, బి–3, సి–1
2) ఎ–3, బి–1, సి–2
3) ఎ–3, బి–2, సి–1
4) ఎ–1, బి–3, సి–3

**29. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి?**
ఎ) ప్రాథమిక హక్కుల సమన్వయ సంఘం 1) 1947 జనవరి 24
బి) ప్రాథమిక హక్కుల ఉపసంఘం 2)1947, ఫిబ్రవరి 12
సి) ప్రాథమిక హక్కుల సలహా సంఘం 3) 1944–1945
1) ఎ–3, బి–2, సి–1
2) ఎ–3, బి–1, సి–2
3) ఎ–1, బి–2, సి–3
4) ఎ–2, బి–3, సి–1

**30. జె.బి.కృపలాని అధ్యక్షతన ఏర్పడిన ప్రాథమిక హక్కుల ఉపసంఘంలో సభ్యులు కానిది ఎవరు?**
1) హర్నాంసింగ్, జైరాందాస్, దౌలత్ రాం, కె.ఎం. మున్షీ
2) కె.టి.షా, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్
3) రాజకుమారి అమృతకౌర్, ఎం.ఆర్. మసాని
4) ప్రమథ్ రంజన్ ఠాగూర్, దామోదర్ స్వరూప్ సేథ్

**31. జె.బి. కృపలాని అధ్యక్షతన ఏర్పడిన ప్రాథమిక హక్కుల ఉపసంఘంలో సభ్యులను గుర్తించండి?**
1) మౌలానా అబుల్ కలాం ఆజాద్, డా. బి.ఆర్. అంబేద్కర్
2) కె.ఎం. మున్షీ, సయ్యద్ మహ్మద్ సాదుల్లా
3) అనంతశయనం అయ్యంగార్, డి.పి. ఖైతాన్
4) పైవన్నీ సరైనవే

**32. ప్రాథమిక హక్కులను రాజ్యాంగానికి ఆత్మ, అంతరంగం వంటివని ఎవరు వ్యాఖ్యానించారు?**
1) జవహర్‌లాల్ నెహ్రూ
2) డా.బి.ఆర్. అంబేద్కర్
3) మహాత్మాగాంధీ
4) సర్దార్ వల్లభాయ్ పటేల్

**33. భారతీయ పౌరులతోపాటు విదేశీయులకు కూడా మనదేశంలో లభించే ప్రాథమిక హక్కులకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి?**
ఎ) ఆర్టికల్ 14, 20, 21లో పేర్కొన్న ప్రాథమిక హక్కులు
బి) ఆర్టికల్ 22, 23, 24 లో పేర్కొన్న ప్రాథమిక హక్కులు
సి) ఆర్టికల్ 15, 16 లో పేర్కొన్న ప్రాథమిక హక్కులు
డి) ఆర్టికల్ 25, 26, 27లో పేర్కొన్న ప్రాథమిక హక్కులు
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, డి 4) ఎ, సి, డి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1–4 | 2–3 | 3–3 | 4–2 |
| 5–1 | 6–2 | 7–2 | 8–4 |
| 9–1 | 10–3 | 11–2 | 12–4 |
| 13–4 | 14–2 | 15–4 | 16–1 |
| 17–4 | 18–3 | 19–3 | 20–4 |
| 21–1 | 22–3 | 23–2 | 24–1 |
| 25–4 | 26–2 | 27–2 | 28–2 |
| 29–1 | 30–4 | 31–1 | 32–1 |
| 33–3 | | | |

**ఏకేఆర్ స్టడీసర్కిల్ సౌజన్యంతో..**